



ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
EVENING 6 PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 311 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/-

గురువారం 12 జూన్ 2025

RNI No: APTEL/2023/87888

Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


# అహ్మదాబాద్‌లో కూలిన ఎయిరిండియా విమానం

**అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కూలిపోయింది. దీనిలో సిబ్బంది, ప్రయాణికులు కలిపి 242 మంది ఉన్నారు.**

**జూన్ 12, (రిపబ్లిక్ న్యూస్):** గుజరాత్ అహ్మదాబాద్లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం 1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు.



ప్రమాదానికి గురైన విమానం వైడ్బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీ ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్తో ఫోన్లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు పేర్కొంది. సుమిత్కు ఎస్టీసీగా 8,200 గంటలు, కోపైలట్కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్స్ నెంబర్ 18005691 444 ఏర్పాటు చేసినట్లు తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్ఇండియా వెబ్సైట్లో కూడా ప్రమాద వివరాలు, అప్డేట్లు ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్ను సస్పెండ్ చేశారు.

# విమాన ప్రమాదం.. మాటలకందని విషాదం:రాష్ట్రపతి ముర్ము, మోదీ దిగ్భ్రాంతి

**ఎయిరిండియా విమాన ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రిని ప్రధాని ఆదేశించారు.**

**అహ్మదాబాద్, జూన్ 12, (రిపబ్లిక్ న్యూస్):** గుజరాత్లోని అహ్మదాబాద్లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అవసరమైన సహాయక చర్యలు అందించాలని కేంద్ర మంత్రులను ప్రధాని ఆదేశించారు.



"అహ్మదాబాద్లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి తీవ్రంగా కలత చెందాను. ఇది హృదయ విదారకర ఘటన. దీనిపై మాటలు రావట్లేదు. ఈ క్లిష్ట సమయంలో దేశం బాధితులకు తోడుగా నిలుస్తుంది" - రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

"అహ్మదాబాద్లో చోటుచేసుకున్న ఈ విషాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ హృదయ విదారక ఘటన మాటలకందని విషాదం. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. సహాయక చర్యలపై మంత్రులు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా"- ప్రధాని నరేంద్ర మోదీ

"విమాన ప్రమాదం వార్త వినగానే హృదయం ముక్కలైంది. బాధిత కుటుంబాల ఆవేదన వర్ణణాతీతం. ఈ క్లిష్ట సమయంలో ప్రతి క్షణం, ప్రతి క్షణం విలువైనదే. సహాయకచర్యలు వేగంగా జరగాలి. క్షేత్రస్థాయిలో ఎలాంటి సాయం చేయడానికైనా కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి" - కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

ప్రమాదంపై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు.

### హృదయవిదారకం: బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్

లండన్ గాట్విక్కు బయల్దేరిన విమానం ప్రమాదానికి గురైన ఘటనపై బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయని విచారం చెందారు. పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు.

### రంగంలోకి 'ఏఏఐబీ'

విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు ఎయిర్క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు.

అహ్మదాబాద్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# కూలిన ఎయిరిండియా విమానంలో గుజరాత్ మాజీ సీఎం

**అహ్మదాబాద్ లో ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు.**


**అహ్మదాబాద్, జూన్ 12, (రిపబ్లిక్ న్యూస్):** గుజరాత్లోని అహ్మదాబాద్లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నట్టు సమాచారం. ఈ విమానంలో ఆయన పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్గా మారింది.




అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నం 12.10 గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధరించే ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్ రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్ చేసుకున్నట్లు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే, ఆయన పరిస్థితి ఎలా ఉన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. భాజపాకు చెందిన విజయ్ రామ్నికాలాల్భాయ్ రూపానీ 2016 నుంచి 2021 వరకు రెండు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా.. చిన్న కుమారుడు పూజిత్ ఓ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. అహ్మదాబాద్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## ఇప్పటివరకూ నా మంచితనాన్ని చూశారు..
# ఇకపై ఉపేక్షించను: సీఎం చంద్రబాబు

**వైకాపా అధినేత జగన్ తీరుపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెనాలిలో గంజాయి బ్యాచ్ను పరామర్శిస్తారా? అని మండిపడ్డారు.**



**మంగళగిరి, జూన్ 12, (రిపబ్లిక్ న్యూస్):** వైకాపా అధినేత జగన్ తీరు పై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంత ధైర్యం ఉంటే తెనాలిలో గంజాయి బ్యాచ్ను పరామర్శిస్తారని మండిపడ్డారు. ఉండవల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "పొదిలిలో బాధ్యత లేకుండా పర్యటిస్తారా? దేవతల రాజధానిని వేశ్యల రాజధాని అంటారా? రౌడీలను వెంటేసుకొని వెళ్లి రౌడీయిజం చేస్తారా? జగన్ కంటే ఎక్కువ సంక్షేమం చేస్తున్నాం. శాంతి భద్రతల సమస్యలు సృష్టిస్తామంటే కుదరదు. ఇప్పటివరకూ నా మంచితనాన్ని చూశారు.. ఇకపై ఉపేక్షించను. హద్దుమీరితే ఇకపై ఊరుకునేది లేదు. 11 సీట్లకే జనం పరిమితం చేసినా వాళ్లకు బుద్ధి రాలేదు. వైకాపా తీరును సరైన సమయంలో మరోసారి ఆధారాలతో ఎండగడతా. అమరావతిపై వ్యాఖ్యల నుంచి దృష్టి మళ్లించేందుకే పొదిలిలో దాడులు చేశారు" అని చంద్రబాబు దుయ్యబట్టారు.

# 'తల్లికి వందనం'..

**67 లక్షల మందికి రూ.10,091కోట్లు: సీఎం చంద్రబాబు**

**ఎన్డీయే కూటమికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.**

**అమరావతి, జూన్ 12, (రిపబ్లిక్ న్యూస్):** ఎన్డీయే కూటమికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి పాలనకు నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేశ్తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' అమలు చేస్తున్నామని చెప్పారు. "సంపద సృష్టిస్తాం.. ఆదాయాన్ని పెంచుతామని ముందే చెప్పాం. పెంచిన ఆదాయాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నాం.



'తల్లికి వందనం' పథకం 67 లక్షల మంది విద్యార్థులకు వర్తింపజేస్తున్నాం. దీనికోసం రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వెళ్తుంది. గతంలో 'అమ్మఒడి'కి ఉన్న మార్గదర్శకాలే కొనసాగిస్తున్నాం. అయితే అప్పట్లో ఒకరికి మాత్రమే ఇస్తే.. ఇప్పుడు ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' ఇస్తున్నాం. గత ప్రభుత్వం 42,61,965 మందికి ఇస్తే.. మేం 67,27,164 మందికి వర్తింపజేశాం. అప్పటితో పోలిస్తే అదనంగా 24,65,199 మందికి ఇస్తున్నాం. అప్పుడు రూ.5,540 కోట్లు కేటాయిస్తే.. ఇప్పుడు రూ.8,745 కోట్లు ఖర్చు చేస్తున్నాం. రూ.3,205 కోట్లు అదనంగా ఇస్తున్నాం. తల్లి లేకపోతే తండ్రి లేదా సంరక్షకుడి ఖాతాలో జమచేస్తాం. అనాథలకు జిల్లా కలెక్టర్ నిర్ధారించిన ప్రకారం వారి ఖాతాల్లో వేస్తాం. తల్లికి వందనం జాబితాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచుతాం. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సరిదిద్ది సహాయం అందిస్తాం. దానికోసం జూన్ 26 వరకు ఫిర్యాదులు స్వీకరించి 30న తుది జాబితాను ప్రకటిస్తాం" అని చంద్రబాబు తెలిపారు.



# అహ్మదాబాద్ దుర్ఘటన .. ఏపీలో కూటమి ప్రభుత్వం వేడుక వాయిదా

**అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం పై ఏపీ సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు.**

**అమరావతి, జూన్ 12, (రిపబ్లిక్ న్యూస్):** అహ్మదాబాద్లో ఘోర విమాన ప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఈరోజు సాయంత్రం తలపెట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.



రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి గురువారం నాటికి ఏడాది పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం ఉత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. గుంటూరు జిల్లా అమరావతిలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం ఏం సాధించింది, రాబోయే నాలుగేళ్లలో ఎలాంటి లక్ష్యాలు సాధించాలనుకుంటోంది, ఏ విజన్తో అడుగులు ముందుకు వేయనుందన్న అంశాలు ప్రజలకు వివరించేలా ఈ కార్యక్రమం రూపొందించారు. సుపరిపాలన, సమ్మిళిత వృద్ధికి పునరంకితం అయ్యేలా ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, స్వర్ణాంధ్ర విజన్ కార్యాచరణ ప్రణాళిక జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి సభ్యులు, సచివాలయంలోని కీలక అధికారులను ఆహ్వానించారు. ఇవాళ మధ్యాహ్నం గుజరాత్లోని అహ్మదాబాద్లో ఘోర విమన ప్రమాదం జరగడంతో ఈ కార్యక్రమం వాయిదా పడింది.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- **2002 :** ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం
- **1898 :** స్పెయిన్ దేశం నుండి ఫిలిప్పీన్స్‌కు విముక్తి.- ఫిలిప్పీన్స్ స్వాతంత్ర దినం.
- **1902 :** భారత స్వాతంత్ర సమరయోధురాలు పాలకోడేటి శ్యామలాంబ జననం (మ.1953).
- **1932 :** గ్రంథాలయ గాంధీగా సుపరిచితుడైన వెలగా వెంకటప్పయ్య జననం (మ. 2014). (చిత్రంలో)
- **1955 :** కవి, గీత రచయిత నందిని సిధారెడ్డి జననం.
- **1957 :** పాకిస్థాన్ క్రికెట్ క్రీడాకారుడు జావేద్ మియాందాద్ జననం.
- **1964 :** దక్షిణ ఆఫ్రికాలో నెల్సన్ మండేలాకు జీవిత ఖైదు విధించబడింది.
- **1987 :** కోల్డ్ వార్: బెర్లిన్ గోడను పగలగొట్టమని అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ బహిరంగంగా మిఖాయిల్ గోర్బచేవ్‌కు సవాల్ విసిరాడు.
- **1987 :** 13 సంవత్సరాల కర పాలనకు శిక్షగా మధ్య ఆఫ్రికా మహారాజు జీన్-బెడెల బొకాస్సాకు మరణశిక్ష విధించబడింది.
- **1996 :** భారత లోక్‌సభ స్పీకర్‌గా పి.ఎ.సంగ్మా పదవిని స్వీకరించాడు.
- **1999 :** ఆంధ్ర ప్రదేశ్ 6వ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు మరణం (జ.1921).


బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం



ఫిలిప్పీన్స్ స్వాతంత్ర దినం


పాలకోడేటి శ్యామలాంబ


వెలగా వెంకటప్పయ్య


నందిని సిధారెడ్డి


జావేద్ మియాందాద్


నెల్సన్ మండేలా


మిఖాయిల్ గోర్బచేవ్


జీన్-బెడెల బొకాస్సా


పి.ఎ.సంగ్మా


జలగం వెంగళరావు

రిపబ్లిక్ స్పోర్ట్స్

# జూన్ 14న బీసీసీఐ ఆధ్వర్యంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశం!

ఇటీవల ఆర్సీబీ విజయోత్సవం సందర్భంగా తొక్కిసలాట జరిగి 11 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జట్లు వేడుకలు నిర్వహించుకునే వేళ పాటించాల్సిన కొత్త నియమ, నిబంధనల విషయమై చర్చించేందుకు జూన్ 14న బీసీసీఐ ఆధ్వర్యంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరగనున్నట్లు సమాచారం.



ఆర్సీబీ జూన్ 4న నిర్వహించిన విజయోత్సవం సందర్భంగా తొక్కిసలాట జరిగి 11 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జట్లు వేడుకలు నిర్వహించుకునే వేళ పాటించాల్సిన కొత్త నియమ, నిబంధనల విషయమై చర్చించేందుకు జూన్ 14న బీసీసీఐ ఆధ్వర్యంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ విజయోత్సవం సందర్భంగా తమ అభిమాన ఆటగాళ్లను చూసేందుకు వేలాది మంది జనాలు గుమిగూడినప్పుడు దురదృష్టవశాత్తూ ఈ దుర్ఘటన జరిగింది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా బీసీసీఐ పలు మార్గదర్శకాలను జారీ చేయనుంది. 'ఐపీఎల్ విజయోత్సవాల నిర్వహణకు సంబంధించి నూతన నిబంధనలను రూపొందించడానికి జూన్ 14న బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటుచేస్తుంది. ఇది వర్చువల్ జరగవచ్చు' అని బీసీసీఐ వర్గాలు మీడియాకు తెలిపాయి. తొక్కిసలాటకు సంబంధించి కర్ణాటక పోలీసులు కర్ణాటక క్రికెట్ బోర్డు అడ్మినిస్ట్రేటివ్ కమిటీ, ఆర్సీబీతో పాటు ఇతరులపై కూడా ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ దుర్ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# వెంకటేశ్‌ను తిట్టడంపై రానా ఏమన్నారంటే..?

వెంకటేశ్, రానా ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'రానా నాయుడు 2స. ఈ సిరీస్ ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రానా పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.



వెంకటేశ్, రానా ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'రానా నాయుడు 2'. 2023లో విడుదలైన 'రానా నాయుడు'కు కొనసాగింపుగా ఇది సిద్ధమైంది. శుక్రవారం నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ సిరీస్ ప్రమోషన్స్లో భాగంగా ఓ ఆంగ్ల వెబ్సైట్కు రానా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇందులో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ముఖ్యంగా సిరీస్లో భాగంగా వెంకటేశ్ను అసభ్య పదజాలంతో దూషించడంపై మాట్లాడారు. "హిందీ భాషలో కొన్ని పదాలకు నాకు సరైన అర్థం తెలియదు. పార్ట్ 1 కోసం హిందీ డబ్బింగ్ చెబుతున్నప్పుడు వాటిని కేవలం డైలాగ్స్ మాదిరిగానే చూశా. బాబాయ్ను తిడుతున్నానని అనుకోలేదు. కానీ, తెలుగు డబ్బింగ్కు వచ్చేసరికి చాలా ఇబ్బందిపడ్డా. కొన్ని డైలాగ్లు చెప్పాల్సి వచ్చినప్పుడు.. 'ఇప్పుడు ఏం చేయాలి? ఎలా ఈ డైలాగ్స్ చెప్పాలి' అని ఆలోచించా. నటీనటులుగా ఆయా పాత్రల్లోకి పరకాయ ప్రవేశం చేసినప్పుడు ఇలాంటివి చేయక తప్పదని అర్థం చేసుకున్నా" అని రానా తెలిపారు. "నటుడిగా నేను ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన నాటినుంచి ఏదోఒక ప్రాజెక్ట్ కోసం తప్పకుండా బాబాయ్ తో కలిసి వర్క్ చేయాలని కలలు కన్నాను. ఈ సిరీస్లో నా కల నెరవేరింది. ఇలాంటి ప్రాజెక్ట్ మేమిద్దరం గతంలో ఎప్పుడూ చేయలేదు. ఇదొక విభిన్నమైన సిరీస్. ఒక నటుడిగా ఆయన మాలో ఎంతో స్ఫూర్తి నింపారు. సెట్లో నన్ను నేను మరింత మెరుగుపరచుకునేలా ఆయన చేసేవారు. ఇందులో నా పాత్ర పేరు రైనా. కానీ బాబాయ్ తరచూ 'రానా రానా' అని పిలిచేవారు. సెట్లో డైలాగ్ చెబుతున్నప్పుడు.. ఆయన నన్ను తిడుతున్నారో లేదా పాత్రను తిడుతున్నారో అర్థమయ్యేది కాదు" అని అన్నారు. 'రానా నాయుడు' సిరీస్ను తన కుటుంబసభ్యులందరూ వీక్షించారని చెప్పారు. యాక్షన్ క్రైమ్ డ్రామాగా 'రానా నాయుడు' సిద్ధమైంది. దీనికి సుప్రన్ వర్మ, కరణ్ అన్షుమన్ దర్శకత్వం వహించారు. నెటిక్స్ వేదికగా విడుదలైన ఈ ప్రాజెక్ట్ హిందీతోపాటు తెలుగులోనూ ప్రేక్షకులను అలరించింది. ఇందులో అసభ్య పదజాలం ఎక్కువగా ఉపయోగించారంటూ నెటిజన్లు ట్రోల్స్ కూడా చేశారు.

రిపబ్లిక్ సినిమా CINEMA

# అవన్నీ ఊహాగానాలు మాత్రమే..: త్రివిక్రమ్ సినిమాలపై నాగవంశీ పోస్ట్

ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ చేయనున్న చిత్రాలను ఉద్దేశించి నిర్మాత నాగవంశీ పోస్ట్ పెట్టారు. సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలన్నీ ప్రచారాలు మాత్రమేనన్నారు.



ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ చేయనున్న చిత్రాలను ఉద్దేశించి నిర్మాత నాగవంశీ పోస్ట్ పెట్టారు. త్రివిక్రమ్ చేతిలో ప్రస్తుతం రెండు ప్రాజెక్టు ఉన్నట్లు చెప్పారు. అందులో ఒకటి వెంకటేశ్తో చేయనున్నారని.. మరొకటి ఎన్టీఆర్తో తెరకెక్కించనున్నారని తెలిపారు. అవి కాకుండా, వేరే హీరోలతో ఆయన సినిమాలు చేస్తున్నట్లు వస్తోన్న వార్తలు కేవలం ఊహాగానాలు మాత్రమేనని నాగవంశీ వెల్లడించారు. త్రివిక్రమ్కు సంబంధించి మరేదైనా ప్రాజెక్ట్ ఫిక్స్ అయితే తానే స్వయంగా ప్రకటిస్తానని నాగవంశీ తెలిపారు. గతేడాది విడుదలైన 'గుంటూరు కారం' తర్వాత త్రివిక్రమ్.. తన తదుపరి ప్రాజెక్టుపై దృష్టిపెట్టారు. ఇందులోభాగంగానే పలువురు స్టార్ హీరోలతో ఆయన సినిమాలు చేయనున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. రామ్చరణ్, అల్లు అర్జున్ వంటి హీరోల పేర్లు వినిపించాయి. ఈ క్రమంలోనే ఆయా వార్తలకు చెక్ పెడుతూ తాజాగా నాగవంశీ పోస్ట్ పెట్టారు. ఎన్టీఆర్ - త్రివిక్రమ్ కాంబినేషన్లో రానున్న సినిమాపై అంచనాలు పెంచుతూ బుధవారం నాగవంశీ ఆసక్తికర పోస్టులు పెట్టారు. కార్తికేయుడి పద్యాన్ని ఆయన ఎక్స్ వేదికగా షేర్ చేశారు. పురాణాలతో ముడిపడిన కథలో ఎన్టీఆర్ నటించనున్నారని.. ఆయన తెరపై కార్తికేయుడిగా కనిపించనున్నారని అభిమానులు భావిస్తున్నారు. వెంకటేశ్ నటించిన 'నువ్వు నాకు నచ్చావ్' చిత్రానికి త్రివిక్రమ్ స్టోరీ, మాటలు అందించిన విషయం తెలిసిందే.

ప్రజా రిపబ్లిక్ దిన పత్రిక
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని, అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/161/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

## ఇంటి చిట్కాలు

# బాడీని చల్లగా చేసి షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేసే రాగి

## జావ, తాగితే ఏయే సమస్యలు దూరమవుతాయంటే

ఎండాకాలంలో ఏదో ఒకటి కడుపులో పడితేనే కాస్తా ఊరటగా ఉంటుంది. ఈ టైమ్‌లో ఎక్కువగా తినడానికి కాకుండా తాగడానికి ఇంట్రెస్ట్ చూపిస్తాం. అలాంటి ఓ డ్రింక్ గురించి తెలుసుకోండి.

అంబలి.. పూర్వ కాలంలో అమ్మమ్మలు, తాతమ్మల బ్రేక్‌ఫాస్ట్ అని చెప్పొచ్చు. దీనిని తీసుకోవడం వల్ల కడుపులో చల్లగా ఉండడమే కాకుండా రీఫ్రెషింగ్‌గా కూడా ఉంటుంది. దీనిని హెల్దీగా చేసుకోవాలంటే రాగులతో చేసుకోండి. దీనినే రాగి అంబలి, జావ అంటారు.పేరు ఏదైనా దీని వల్ల మన బాడీకి అందే పోషకాలు అన్నీ ఇన్నీ కావు. రాగులు మన ఇళ్లలో వాడే ముఖ్యమైన పంట అని చెప్పొచ్చు. వీటితో మాల్ట్ చేసుకుని చిన్నపిల్లల దగ్గర్నుంచి పెద్దల వరకూ ఎవరైనా తీసుకోవచ్చు. దీనిని రాగిమాల్ట్, రాగిజావ, అంబలి ఎలా అయినా పిలవొచ్చు. దీనిని తాగడం వల్ల కలిగే లాభాలేంటో తెలుసుకోండి.



### ప్రోటీన్



మన బాడీకి ప్రోటీన్ ఎంత ముఖ్యమో అందరికీ తెలిసిందే. రాగుల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఇది మన బాడీలో పోషకాహార లోపాన్ని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. మంచి ప్రోటీన్ కోసం చూసే వెజిటేరియన్స్‌కి రాగులు బెస్ట్. దీనిని తీసుకోవడం వల్ల శరీర కణాలు హెల్దీగా మారతాయి. బాడీలో ఆక్సిజన్ సరిగా సప్లై అవుతుంది.

### జీర్ణక్రియ



ఓ కప్పు రాగి మాల్ట్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఈ రాగుల్ని తీసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండినట్లుగా ఉంటుంది. సంతృప్తిగా ఉంటారు. ఆకలి తగ్గుతుంది. ఇందులోని కరగని ఫైబర్ జీర్ణక్రియకి హెల్ప్ చేసి మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల మీరు తీసుకున్న ఆహారాన్ని సరిగ్గా జీర్ణమయ్యేలా చేస్తుంది.

### డిప్రెషన్, నిద్రలేమి దూరం



రాగి మాల్ట్‌లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎన్నో సమస్యలు, అకాల వృద్ధాప్యం, ఆక్సీకరణ నష్టాన్ని తగ్గించడంలో కీ రోల్ పోషిస్తుంది. రాగిమాల్ట్‌ని రెగ్యులర్‌గా తీసుకుంటే ఆందోళన, నిరాశ, నిద్రలేమి వంటి సమస్యలు దూరమవుతాయి. ఇవి ట్రిప్టోఫాన్ వంటి యాంటీ ఆక్సిడెంట్స్, అమైనో యాసిడ్స్ శరీరానికి చాలా మంచివి.

### బ్లడ్ షుగర్ తగ్గేందుకు



రాగిమాల్ట్‌ని రెగ్యులర్‌గా తీసుకుంటే షుగర్ ప్రమాదం తగ్గుతుంది. రాగిజావలో ఎక్కువగా పాలిఫెనాల్, డైటరీ ఫైబర్ కంటెంట్స్ ఉన్నాయి. ఇతర ధాన్యాలతో పోలిస్తే లో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఇది షుగర్ ఉన్నవారికి చాలా మంచిది. అంబలిలోని మెగ్నీషియం ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగ్గా చేస్తుంది. ఇన్సులిన్ నిరోధకతని తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను బ్యాలెన్స్ చేయడంలో హెల్ప్ చేస్తుంది. దీని వల్ల షుగర్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

### ఎదిగేపిల్లలకి



రాగిమాల్ట్ అనే పోషకాలతో నిండి ఉంటుంది. ఇందులో అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని ఎదిగే పిల్లలకి పెడతారు. దీంతో బరువు పెరుగుతారు. అయితే, పిల్లలకి ఇచ్చే ముందు ఏ వయసు నుండి ఇస్తే మంచిదో డాక్టర్‌ని సంప్రదించి తీసుకోండి. పిల్లల ఇమ్యూనిటీ పెరగడానికి ఈ రాగి జావ చాలా మంచిది.

### మెరిసే చర్మం, జుట్టుకోసం



రాగి మాల్ట్‌లో విటమిన్ ఈ ఉంటుంది. ఇది చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. చర్మ గాయాలకు సహజ నివారణగా పనిచేస్తుంది. ఇందులోని విటమిన్స్, ఖనిజాలు జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల రక్తప్రసరణ మెరుగ్గా మారి జుట్టు పొడుగ్గా పెరుగుతుంది. జుట్టు ఆరోగ్యంగా, మెరిసేలా చేస్తుంది.

### ఎలా ప్రిపేర్ చేయాలి

రాగి జావ, అంబలిని చాలా రకాలుగా ప్రిపేర్ చేస్తారు. దీనికోసం ముందుగా ఓ కప్పు పిండిలో నీరు పోసుకుని ఉండలు లేకుండా కలుపుకోవాలి. దీనిని రాత్రి నానబెట్టుకుని ఉదయం చేస్తే చాలా మంచిది. అప్పటికప్పుడు చేసేదానికంటే రాత్రి నానబెట్టి ఉదయం చేస్తే ఎక్కువ లాభాలు ఉంటాయి. అప్పటికప్పుడు చేసుకోవాలనుకునేవారు కనీసం 15 నుంచి 30 నిమిషాలైనా నానబెట్టుకోవాలి. ఇప్పుడు కప్పునర నీరు పోసి కొద్దిగా ఉప్పు వేయండి. రాళ్ల ఉప్పు అయితే టేస్ట్ బాగుంటుంది. దీనిని మరగనివ్వండి. తర్వాత రాగి పిండి మిశ్రమాన్ని అందులో పోస్తూ ఉడనివ్వండి. సిమ్‌లో పెట్టి ఉడకనివ్వండి. మధ్యమధ్యలో కలపండి. దీంతో అడుగంటకుండా ఉంటుంది. 5 నుంచి 10 నిమిషాల తర్వాత ఉల్లిపాయ ముక్కలు, పెరుగు వేసి కలిపి తాగేయడమే.